ముథోల్ : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్

బైంసా : ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కుంటాల : నమునా ఈవీఎంతో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

విఠల్ రెడ్డి ని గెలిపించండి

- మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్
- ముథోల్‌లో ప్రచారం
- నియోజకవర్గ వ్యాప్తంగా గడపగడపకూ బీఆర్ఎస్
- ప్రజల నుంచి అనూహ్య స్పందన

బైంసాటౌన్ : బీఆర్ఎస్‌లో చేరిన తానూర్ మండలం భోసి గ్రామస్తులు

బైంసాటౌన్ : కుంసరలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముథోల్, నవంబర్ 20 : బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డిని అందరూ కలిసి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్ పేర్కొన్నారు. సోమవారం ముథోల్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. మరోసారి కేసీఆర్‌నే సీఎం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్, మాజీ ఎంపీటీసీ పోతన్నయాదవ్, విశ్వంబర్, శంకర్, కేర్బాతో పాటు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌ను ఆదరించాలి..

బైంసా, నవంబర్ 20 : బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి విఠల్ రెడ్డి గెలుపుతోనే ముథోల్ అభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. బైంసాలోని పలు వార్డుల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి విఠల్ రెడ్డికి అత్యధిక మెజార్టీ అందించాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మురళీగౌడ్, రమేశ్ మాశెట్టివార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ, తోట రాము, ప్రసన్నజిత్ ఆగ్రే, మంత్రి భోజారాం, మహేశ్, నరేంధర్, శీను, సూరి, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరిన భోసి గ్రామస్తులు

బైంసాటౌన్/తానూర్, నవంబర్, 20 : తానూర్ మండలం భోసి గ్రామానికి చెందిన 70 మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే విఠల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేగాంలోని తన నివాసంలో భోసి గ్రామ కార్యకర్తలను గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. హంగిర్గా సొసైటీ చైర్మన్ నారాయణ్ రావుపటేల్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ పోతా రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఉత్తం బాలేరావు, మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, భోసి సర్పంచ్ శివరాత్రే ఆనంద్, బామ్ని రాజన్న, మాజీ సర్పంచ్ తుంగెన శంకర్, బీఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు. కాగా విఠల్ రెడ్డి గెలుపుకోసం నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ సూర్యంరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చేసిన పార్టీని ఆదరించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీకి ఓట్లు వేస్తే ఇబ్బందు లు తప్పవని పేర్కొన్నారు. స్థానిక సర్పంచ్ ప్రవీణ్ కుమార్, ఎంపీటీసీ నర్సారెడ్డి, మాణిక్ పటేల్, పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, నాయకులు అమేందర్ రెడ్డి, రాంకుమార్, ముత్తన్న, సర్పంచ్ లు సతీశ్, శ్రీనివాస్, ప్రసాద్ పటేల్, దుప్పె గణేశ్, ముత్యం రెడ్డి, ముత్యం, సాహెబ్ రావు, వాడేకర్ లక్ష్మణ్, రాజేందర్, మారుతి ఉన్నారు.

కుంటాలలో..

కుంటాల, నవంబర్, 20: మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గడప గడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి మరోసారి ఎమ్మెల్యేగా విఠల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ కన్వీనర్ దత్తు ఆధ్వర్యంలో ప్యాక్స్ చైర్మన్ సట్ల గజ్జారాం, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు అనిల్, సబ్బిడి గజేందర్ ప్రచారం నిర్వహించారు.

కేసీఆర్‌తోనే మరిన్ని సంక్షేమ పథకాలు

- బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డి
- లోకేశ్వరంలో ప్రచారం

ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డి

లోకేశ్వరం, నవంబర్, 20 : సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు అవుతాయని బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సేవలాల్ తండా లక్ష్మీనగర్ తండా, హద్‌గాం, సాద్‌గాం, బిలోలి, హవర్గ, మన్మథ్, రాజురా, బాగాపూర్ గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. తెలంగాణ అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌ను ఎన్నికల్లో ఆదరించాలని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులకు మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. మరోసారి బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని నాయకులు కోరారు. అందరికీ అందుబాటులో ఉండే విఠల్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రమాదేవి కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యాం సుందర్, ఎంపీపీ లలితా భోజన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యాంసుందర్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు భుజంగ్ రావు పటేల్, సర్పంచ్‌లు నర్సయ్య, నరేశ్, కపిల్, సాయన్న, భీం రావు, ఎల్లన్న, శేఖర్ రెడ్డి, నర్సింగ్ రావు, ముత్తన్న, ఎంపీటీసీలు సాయారెడ్డి, దత్తు, గంగాధర్, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, పీఏసీఎస్ డైరెక్టర్ సుధీర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గంగాధర్, మాజీ సర్పంచ్‌లు, సుదర్శన్ రెడ్డి, దడిగే రవి, మాజీ ఎంపీటీసీ సుదాకర్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి భోజారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగయ్య, బీఆర్ఎస్ నాయకులు దిగంబర్, తెడ్డు మహేశ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన సీఈవో

తానూర్, నవంబర్ 20 : మండలంలోని ఎల్వీ గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని సోమవారం జిల్లా పరిషత్ సీఈవో సుధీర్‌కుమార్ పరిశీలిం చారు. ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. వీరి వెంట మండల అభివృద్ధి అధికారి శ్రీఇవాస్‌రావు, ఎంపీవో మోహన్‌సింగ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎల్వీలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా పరిషత్ సీఈవో సుధీర్‌కుమార్

ప్రతి ఓటరుకు స్లిప్పులు అందిస్తాం

బైంసా, నవంబర్ 20 : ప్రతి ఓటరుకు స్లిప్పులు అందేలా చూస్తున్నామని ఆర్ఐ కృష్ణ పేర్కొన్నారు. సోమవారం బైంసాలోని పలు ఏరియాలలో ఓటరు స్లిప్పులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి ఓటరు స్లిప్పుతో పాటు సివిజిల్ యాప్‌పై రూపొందించిన కరపత్రాన్ని అందిస్తున్నామని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

ఓటరు స్లిప్పులను అందిస్తున్న అధికారులు

గోశాలలో పూజలు

బైంసా, నవంబర్ 20 : బైంసాలోని మార్వాడీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం గోశాలలో పూజలు నిర్వహించారు. ముందుగా కాలనీలో శోభాయాత్రగా వెళ్లి అనంతరం గోవు లకు పూజలు చేశారు. ఇందులో మార్వాడీ సం ఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న మార్వాడీ సంఘం సభ్యులు